RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

శనివారం 03 మే 2025

quicktodaynews.com



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**అచ్చంపేట, మే 02,(క్విక్ టు డే న్యూస్):**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలో ని లింగాల గ్రామానికి చెందిన గాలేటి ప్రభాకర్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలోమృతిచెందారు.లింగాల పోలీస్ స్టేషన్ పోలీసులుఅందించినవివరాలమేరకు లింగాల మండల కేంద్రానికి చెందిన గాలేటి.ప్రభాకర్(37)శుక్రవారంఅచ్చంపేట నుండిలింగాలకు మరో వ్యక్తితో కలిసి ద్విచక్రవాహనంస్కూటీపైవస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డుపైకిందపడడంతో తలకు బలమైన గాయాలుతగిలాయి.108అంబులెన్స్, సహాయంతో అచ్చంపేటప్రభుత్వ ఆసుపత్రికితరలించగా అప్పటికే మృతిచెందినట్లువైద్యులునిర్ధారించారు.వాహనంపై ఉన్నమరోవ్యక్తి సత్త య్యచిన్నగాయాల తోబయటపడ్డాడు. మృతుడికి భార్య కల్పన ముగ్గురు సంతానంకలరు.సమాచారంఅందుకున్నపోలీసులు కేసు నమోదుచేసిద ర్యాప్తుచేస్తున్నట్లుతెలిపారు.

## రాములు మృతి కాంగ్రేస్ పార్టీకి తీరని లోటు

### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మాడ్గులపల్లి, మే 02 (క్విక్ టుడే న్యూస్)**



రాములు ఫైల్ ఫోటో

తుదిశ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని కోరుకునే వల్లపుదాసు రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త వల్లపుదాసు రాములు(79) గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఎండలకు తాళలేక శుక్రవారం మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తోపుచర్ల గ్రామానికి చేరుకొని వల్లపుదాసు రాములు మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతుని భార్య వల్లపుదాసు ఎస్తారా తో పాటు కుమారులు వల్లపుదాసు కోటయ్య, యేసు, సతీష్, లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, గౌని నిరంజన్, వల్లపుదాసు జనార్ధన్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

### - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, మే 02 (క్విక్ టుడే న్యూస్)**

మిర్యాలగూడ స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయంలో సబ్-కలెక్టర్ అమిత్ నారాయన్ అధ్యక్షతన శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఏర్పాట్ల గురించి దేవదాయ శాఖ, వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ వేసవికాలంలో భక్తుల దాహం తీర్చేందుకు త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ, వైద్య సిబ్బంది పగడ్బందీగా దేవాలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి గ్రామం ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ జనార్ధన్, ఆలయ ఈ.ఓ కొండల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దస్రు నాయక్, నెహ్రు, ఎర్రనాయక్, ఫార్చ్యా నాయక్, లింగ నాయక్, ధీరావత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ తెలంగాణదే

### - ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టీకరణ

### - ఈఎన్సీ నేతృత్వంలో అధికారుల భేటీ

**నల్లగొండ, మే 02 (క్విక్ టుడే న్యూస్)**



జాతీయ ఆనకట్టల భద్రత చట్టం 2021 ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చైర్మన్ అనిల్ జైన్ స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ కు సంబంధించిన డ్యామ్ హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ మానిటరింగ్ అప్లికేషన్ వెబ్‌సైట్ లో డ్యామ్ ఓనర్‌గా ఎవరి పేరుతో ఉంటే. వారే ఓనర్‌గా ఉంటారని తెలిపారు. దీని ప్రకారం సాగర్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని తేల్చి చెప్పారు. ఏపీ పర్యటన ముగించుకొని తెలంగాణ పర్యటనకు వచ్చిన అనిల్ జైన్‌తో బుధవారం ఈఎన్సీ జి.అనిల్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల బృందం వాలంతరిలో సమావేశమైంది. రాష్ట్రంలో జాతీయ ఆనకట్టల భద్రత చట్టం అమలు తీరును అనిల్ జైన్ అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి డ్యామ్‌కు సంబంధించిన డ్యామ్ బ్రేక్ అనాలసిస్ తయారు చేస్తున్నామని, ఈఎన్సీ అనిల్‌కుమార్ తెలియజేశారు. వర్షాలకు ముందు, తర్వాత డ్యామ్‌లకు తనిఖీలు నిర్వహించి, నివేదికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రతి డ్యామ్, బరాజ్‌కు సంబంధించిన ప్రత్యేక నిర్వహణ, పర్యవేక్షణ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) నియమావళి (మాన్యువల్) ని సిద్ధం చేయాలని, ఈ సందర్భంగా అనిల్ జైన్ సూచించారు. నాగార్జునసాగర్ డ్యామ్ కు మరమ్మతులు చేయకపోతే డ్యామ్ భద్రత ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ విభజన తర్వాత నాగార్జునసాగర్ నిర్వహణ తెలంగాణకు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీకి వెళ్లిందని అనిల్‌కుమార్ జైన్‌కు వివరించారు. 2023 నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం పోలీసు బలగాలతో బలవంతంగా నాగార్జునసాగర్ కుడివైపు భాగాన్ని తన అధీనంలోకి తీసుకుందని తెలిపారు. దీంతో డ్యామ్‌కు మరమ్మతుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చట్ట ప్రకారం సాగర్ డ్యామ్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని ఎన్డీఎస్ఏ చైర్మన్ బదులిచ్చారు. కాళేశ్వరం బరాజ్‌ల పై దిశా నిర్దేశం చేయాలి, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ చర్యలకు ఎన్డీఎస్ఏ తుది నివేదికలో ఎలాంటి సిఫారసులు చేయలేదని, ఈఎన్సీ అనిల్ కుమార్ అన్నారు. ఈ అంశం పై చర్చించడానికి ఢిల్లీకి వస్తే నిపుణుల కమిటీని పిలిపించి తగిన సిఫారసులు చేయిస్తామని అనిల్ జైన్ బదులిచ్చారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) టి.శ్రీనివాస్, రామగుండం సీ.ఈ సుధాకర్‌రెడ్డి, కొత్తగూడెం సీ.ఈ ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రమాదంలో శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, దిగువన ప్రమాదకర స్థాయిలో ప్లంజ్ పూల్ విస్తరించిందని, వర్షాలు ప్రారంభానికి ముందే మరమ్మతులు నిర్వహించాలని ఈఎన్సీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని అనిల్ జైన్ బదులిచ్చారు. నాగార్జునసాగర్ స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతుల కోసం టవర్ క్రేన్ ఏర్పాటు చేశామని అనిల్ కుమార్ చెప్పారు. సాగర్ కట్ట పై ఏపీ ఆక్రమణను తొలగించి, మరమ్మతులకు సహకరించాలని కోరారు.

### కేసిఆర్ పేరు తొలగింపు పై నిప్పులు

## చెరిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ, మే 02 (క్విక్ టుడే న్యూస్)**

మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రం, టౌన్ నడిబొడ్డున 10కోట్ల రూపాయలతో బి.ఆర్.యస్ పాలనలో కేసీఆర్ కళాభారతి ని నిర్మించారు. ఈ కేసిఆర్ కళాభారతిని మిర్యాలగూడ నియోజకవర్గ కవులు, కళాకారులు, రచయితలు, సాంస్కృతిక పరులకు అంకితం చేస్తూ వారి కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సెంట్రల్ ఏ/సి తో నిర్మించి ఇచ్చారు. ఇట్టి కెసిఆర్ కళాభారతి పేరులో కేసీఆర్ పేరును స్థానిక పాలకుల సూచనతో మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది. ఈ విషయం పై భగ్గు బారాస శ్రేణులు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో అదే కెసిఆర్ కళాభారతి వద్ద బైఠాయించి భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతిని ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుంచి దీని పై దృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి మన ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి, పూర్తిగా నిర్మాణం చేపట్టి 2023 అక్టోబర్ 2న కేటీఆర్ మరియు అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంబించారు. కాగా ప్రభుత్వం మారినక ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనుల పై దృష్టి పెట్టకుండా కూల్చుడు, పేర్లు మార్చుడు పై ఆలోచిస్తున్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది





చేసే వారే నాయకులు తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు. దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడ కు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్నీ నిధులు క్యాన్సిల్ చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని ప్రస్తుత పాలకులను ఉద్దేశించి చెప్పారు. ఆనాడు కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో, ఇతర మార్గం ద్వారా ఉద్యోగం కల్పిస్తామని చెప్పారని, కానీ ఈ పాలకులు హడావిడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయాల నందు మెమోరాండం ఇచ్చి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని, మరలా యధావిధిగా పేరు అమర్చాలని కోరారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎం.డి. మోషీన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ధనావత్ బాలాజీ నాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎం.డి. మాక్దూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎం.డి. ఇలియాస్ ఖాన్, చిర్ర మల్లయ్య యాదవ్, రాములు గౌడ్, కుర్రా చైతన్య, మహిళా విభాగం నాయకురాళ్ళు పెండ్యాల పద్మ, షెహనాజ్ బేగం, కొదటి రమా, ధనమ్మ, ఉమా, ఎం.డి. షోయబ్, ఒగ్గు జానయ్య, బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
శనివారం 03 మే 2025 quicktodaynews.com


# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు
# ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ.....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**


**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**






**మహబూబాబాద్ మే 02(క్విక్ టుడే న్యూస్)**

భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటిం భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యు, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె . వీరబ్రహ్మాచారి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.

భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేదలైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు.నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లు కృష్ణవేణి, గణేష్ జెడ్ పి సి.ఈ.ఓ పురుషోత్తం, ఎ.డి. సర్వే ల్యాండ్ అధికారి ఎ.నరసింహమూర్తి, హౌసింగ్ పీడీ రాజయ్య, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ ముఖేష్, డీఈఓ ఆఫీస్ ఏడి రాజేశ్వర్, తహసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మండల సమావేశం సాక్షిగా
# కలానికి సంకెళ్ళకు సిద్ధపడ్డ తాసిల్దార్

**అవినీతిని ఎత్తి చూపిస్తున్న విలేకరిపై**

**విరుచుకుపడ్డ మండల తాసిల్దార్**

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ తాసిల్దార్ అవినీతిని ఎత్తి చూపిస్తున్న విలేకరిపై బహిరంగంగానే పోలీస్ కేసులు పెడతాం. అని అంటూ మండల సమావేశంలో తాసిల్దారు మాట్లాడిన మాటలు కు సమావేశంలో హాజరైన వారందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఇది ఎంతవరకు సాధ్యమో!ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణ, అక్రమ గ్రావెల్. గెడ్డ వాగులు మాయమైపోతున్నాయని వార్తా కథనాలు రాయడం వలన,ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం వల్ల ఈ తాసిల్దారు ఎక్కడ దొరికిపోతామని తెలివిగా కొంతమంది విలేకరులతో కలిసి అలాగే కొందరు అక్రమార్కులు (ఉంగరాలు)సహకారాలతో ఒక విలేకరిపై తప్పుడు కేసులు పెట్టడానికి చూస్తున్నారు. పరవాడమండల సర్వసభ్య సమావేశంలో తాసిల్దార్ అంబేద్కర్ మాట్లాడిన మాటలు. ఒక విలేకరు తమను ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాలని గ్రామీణ దొంగతనాలు జరుగుతున్నాయని గడ్డవాగులు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని నిరోధించాలని అంటూ బెదిరిస్తున్నాడని, తమ విధులకు అడ్డు తగులుతున్నాడని . తప్పుడు ఆరోపణలు చేస్తూ మాట్లాడిన మాటలు. ప్రభుత్వ ఆస్తులు మాయమైపోతున్నాయని. తెలియజేసినందుకు ఇలా కేసులు పెడతాను అంటున్న తాసిల్దార్. ఇది ఎంతవరకు భావ్యాము అలా బెదిరించడం ఎంత పొరపాటు ! ఆ విలేఖరి స్వలాభం కోసం ఏమీ చేయలేదు కదా. ప్రభుత్వాస్తులు రక్షించమనడం సామాజ పరిరక్షకుడిగా చేస్తున్న విలేకరిపై నిందలు వేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు అక్రమ కేసులతో జైలుకు పంపించిన తాసిల్దార్ మళ్లీ తప్పుడు కంప్లైంట్ పెట్టి. కేసులు బనాయించడానికి సిద్ధపడుతున్నారు. మండల సమావేశంలోనే అవినీతి నెత్తి చూపిస్తున్న కలెక్టర్ అనుమతి తీసుకుని కేసులు పెడతామని తాసిల్దార్ ప్రకటించారు. గతంలో కూడా తప్పుడు కంప్లైంట్ లు పెట్టి విలేఖరి చెయ్యని నేరానికి శిక్ష అనుభవించేలా చేశారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ పోతూ ఉంటే ప్రభుత్వములన్నీ మాయమైపోతాయి. వార్త కథనాలు రాస్తే మాత్రం తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పులు ఎత్తి చూపడమే తప్పు. తాసిల్దార్ మండల సమావేశంలో మాట్లాడిన మాటలు. ఇది ఎంతవరకు భావ్యం. విలేఖరికి రక్షణ లేదా. రెవెన్యూ పంచాయతీ అధికారులు ఉద్యోగులు కరెక్ట్ గా విధులు నిర్వహిస్తే . ఏ అన్యాయాలు అక్రమాలు కూడా జరిగే అవకాశం లేదు.. ప్రభుత్వ అధికారులు కరెక్ట్ గా పని చేస్తే సామాన్య ప్రజలు ఎవరూ ప్రశ్నించరు. అన్యాయం అక్రమాలు జరుగుతున్నాయి కాబట్టే అవి వెలుగులోకి తీసుకొస్తున్నారు. ఇందులో తప్పేముంది. అది కూడా వల్ల టైం వేస్ట్ చేయడమా ఇది ఎంతవరకు సాధ్యం. ప్రజా సంఘాలు ప్రజలందరూ మేల్కోవాలి! పరవాడ మండలంలో ఒక విలేకరు పై తాసిల్దార్ ప్రవర్తిస్తున్న తీరుపై ప్రజలందరూ ఆలోచించాలి అన్యాయం జరిగితే తమకు పట్టనట్లు ఉండాలని సిద్ధాంతంతో తాసిల్దార్ పరవాడ మండలంలో ఉద్యోగం చేస్తున్నారు. అన్యాయాలను ఎత్తి చూపించే విలేకరిపైన కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్న తాసిల్దార్ చర్యలను ప్రజలు హర్షిస్తారా లేదా స్వాగతిస్తారా వేచి చూడాల్సిందే.

